తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం జాతీయ దినపత్రిక



# కృష్ణ పెర్ల్స్ జ్యువెల్లర్స్‌కు కోహినూర్ జ్యువెల్లరీ అవార్డ్స్ 2026లో ప్రతిష్ఠాత్మక గౌరవం

**తెలుగుజ్యోతి హైదరాబాద్, మే** 43 సంవత్సరాల నాణ్యత, నమ్మకం, స్వచ్ఛత ఉ ఆవిష్కరణ --- కృష్ణ పెర్ల్స్ ఉ జ్యువెల్లర్స్ యొక్క ప్రధాన విలువలు రత్నాలు మరియు ఆభరణాల పరిశ్రమలో దాని శ్రేష్ఠత ప్రయాణాన్ని నిర్వచిస్తూనే ఉన్నాయి. కళానైపుణ్యం మరియు విశ్వసనీయత యొక్క వారసత్వాన్ని మరింత బలోపేతం చేస్తూ, దక్షిణ భారతదేశంలోని అతిపెద్ద దీ2దీ జ్యువెల్లరీ ఎగ్జిబిషన్ అయిన ఏచ్ ఐ జె ఏచ్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ జ్యువెల్లరీ షోలో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక కోహినూర్ జ్యువెల్లరీ అవార్డ్స్ 2026లో ఈ బ్రాండ్ గౌరవించబడింది. ఈ ఘనమైన అవార్డుల కార్యక్రమం ఏచ్ ఐ జె ఎస్ 2026తో పాటు హైదరాబాద్‌లో జరిగింది, ఇది రత్నాలు ఉ ఆభరణాల పరిశ్రమకు చెందిన ప్రముఖ దిగ్గజాలు మరియు ఐకానిక్ బ్రాండ్‌లను ఒకచోట చేర్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిస్ ఇండియా వరల్డ్ 2023 ఏం ఎస్ . నందిని గుప్తా హాజరయ్యారు, మరియు ఈ రంగంలోని శ్రేష్ఠత, ఆవిష్కరణ మరియు అత్యుత్తమ కృషిని ప్రశంసించారు. కీలక ప్రాంతాలలో 13 స్టోర్‌లతో విశేషమైన ఉనికిని కలిగి ఉన్న కృష్ణ పెర్ల్స్ ఉ జ్యువెల్లర్స్, పాన్-ఇండియన్ మరియు అంతర్జాతీయ క్లయింట్‌లకు సేవలందిస్తూ బలమైన ఖ్యాతిని నిర్మించుకుంది. ఈ బ్రాండ్‌కు శ్రీ దేవేందర్ కుమార్ మరియు శ్రీ అంకిత్ అగర్వాల్ నాయకత్వం వహిస్తున్నారు, వారు దాని వారసత్వాన్ని కాపాడుతూనే కొత్త మైలురాళ్ల వైపు నడిపిస్తున్నారు. కృష్ణ పెర్ల్స్ ఉ జ్యువెల్లర్స్ గురించి కృష్ణ పెర్ల్స్ ఉ జ్యువెల్లర్స్ కథ అనేది అభిరుచి, పట్టుదల మరియు అత్యుత్తమ నాణ్యత గల ముత్యాలలో పరిపూర్ణత కోసం అచంచలమైన అన్వేషణకు నిదర్శనం. 43 సంవత్సరాలకు పైగా వారసత్వంతో, ఈ బ్రాండ్ ముత్యాలు మరియు



అద్భుతమైన ఆభరణాలలో నమ్మకమైన పేరుగా నిలిచింది. 1983లో స్థాపించబడిన దేవేందర్ కుమార్, హైదరాబాద్‌లోని ముత్యాలు మరియు ఆభరణాల మార్కెట్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలనే దూరదృష్టితో ప్రయాణాన్ని ప్రారంభించారు, ముత్యాలు, వజ్రాలు మరియు రంగు రాళ్లలో అసాధారణమైన కళానైపుణ్యాన్ని పరిచయం చేశారు. నేడు, శ్రీ అంకిత్ అగర్వాల్ నేతృత్వంలోని తరువాతి తరం, దాని గొప్ప వారసత్వాన్ని సంరక్షిస్తూ ఆవిష్కరణలతో బ్రాండ్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తోంది.

# ఇంటర్నేషనల్ స్పేస్ సైన్స్ కాంపిటేషన్ లో అర్బన్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థుల





**తెలుగుజ్యోతి,హైదరాబాద్ మే 5:** ఐతీ. డాన్ థామస్ , నాసా ఆస్ట్రోనాట్ మరియు +ూ4+ఖ=ఖ సంయుక్తంగా నిర్వహించిన ఇంటర్నేషనల్ స్పేస్ సైన్స్ కాంపిటీషన్ లో అర్బన్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఈ పోటీ వరల్డ్ అంతటా జపాన్, కొరియా, యూఏఈ లాంటి అనేక దేశాలు, అరబ్ దేశాలు మరియు కొన్ని యూరప్ దేశాలలో నిర్వహించబడినప్పటికీ భారతదేశం నుండి తదుపరి రౌండ్ కు సెలెక్ట్ అయిన అతికొద్ది మందిలో ఆర్బ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు 17 మంది ప్రతిభ కనబరచడం ఒక విశేషమైన ఘనత అని పాఠశాల వీ.ఐ. శ్రీ సురేంద్ర నాయుడు తెలిపారు. ఈ ఐ ఎస్ఎస్సి తదుపరి రౌండ్ జూన్ నెలలో ఇస్రో మాజీ సైంటిస్ట్ =. =. ఇలాంగోవన్ ద్వారా నిర్వహించబడి ఫైనల్ విన్నెర్స్ కు నాసా ఫ్రీ ఎడ్యుకేషనల్ టూర్ ఇవ్వబడును, దీనికోసం తమ విద్యార్థులను సిద్ధం చేస్తామని ఆర్బ్ ఇంటర్నేషనల్ స్కూల్ వీ.ఐ. శ్రీ సురేంద్ర నాయుడు తెలిపారు. సంగోడి ముకుందం ప్రియం, సంఘం శ్రేష్ఠ, మహాసముద్ర సోపాన్ అనే ఈ పోటీ పరీక్షలో 25 మే నాడు బహుమతి బహుకార వేతనం స్కాలర్‌షిప్ కోసం జరిగినది. ఆర్బన్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం మరియు విద్యార్థుల కృషికి నిదర్శనం అని తల్లిదండ్రులు కొనియాడారు. గండమల్ల స్నితిక ధర్వత్ అనిల్ దుమిని, వరద లలిత దేవి ఆది లక్ష్మీ నాసా రోజుల ఎడ్యుకేషనల్ ట్రిప్ కు సెలెక్ట్ అయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనపరచిన 17 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం, డైరెక్టర్లు వరిం, హరీష్ యాదవ్, ప్రియాంక మరియు జైపర్ వైష్ణవి రావ్ లు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం







**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి మే 6:** శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఈరోజు కమిషనర్ అధ్యక్షతన జోనల్ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జోనల్ పరిధిలోని అన్ని విభాగాల హెడ్స్ (నూఱం) పాల్గొన్నారు. వివిధ విభాగాల మధ్య అంతర్గత సమన్వయం లోపించకుండా చూడాలని, తద్వారా పనుల్లో జాప్యాన్ని నివారించాలని కమిషనర్ ఆదేశించారు. ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు.ప్రజా సమస్యల పరిష్కారం: పౌర సేవల డెలివరీ మరింత సమర్థవంతంగా ఉండాలని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. లక్ష్యాల సాధన: వార్షిక లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతి విభాగం ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని, క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. వర్షాకాల సన్నద్ధత: రానున్న రోజులను దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ, రోడ్ల మరమ్మతులు మరియు ఇతర అత్యవసర పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని చర్చించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ నారాయన్ అమిత్ ఐఏఎస్ తో పాటు వివిధ విభాగాల అధికారులు, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ మరియు ఇతర విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కానామెట్టు ఈదులకుంట చెరువును కబ్జా నుంచి రక్షించాలి

**ఆర్డీవోకు సిపిఐ వినతిఈదులకుంట చెరువులో అక్రమ కబ్జాలు, సెల్లార్ తవ్వకాలపై ఆందోళన**

**ఎస్విఎన్ కన్స్ట్రక్షన్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**చెరువు పరిరక్షణలో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరిక**

**చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమని సిపిఐ ప్రకటన**

**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి మే 6:** కానామెట్టు గ్రామ పరిధిలోని ఈదులకుంట చెరువును అక్రమ కబ్జాల నుంచి రక్షించాలని కోరుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ, చెరువు సుమారు ఆరు ఎకరాల ఐదు కుంటల విస్తీర్ణంలో ఉండగా, కొందరు వ్యక్తులు సెల్లార్ తవ్వకాల పేరుతో రాత్రికి రాత్రే నిర్మాణాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రత్యేకంగా ఎస్విఎన్ కన్స్ట్రక్షన్ సంస్థపై చర్యలు తీసుకోవాలని, చెరువుపై జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని అధికారులను డిమాండ్ చేశారు. ఇప్పటికే చేపట్టిన పనులను తొలగించి, చెరువును పూర్తి స్థాయిలో పరిరక్షించాలని కోరారు. చెరువులు గ్రామాల జీవనాడులని పేర్కొంటూ, అవి నాశనం అయితే సాగునీటి కొరతతో రైతులు నష్టపోవడంతో పాటు భూగర్భ జలాలు కూడా తగ్గిపోతాయని తెలిపారు. అందువల్ల చెరువుల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని సిపిఐ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఈ రామకృష్ణ, మండల కార్యదర్శి కే.చందు యాదవ్, ఏఐటీయూసి మండల అధ్యక్షుడు తుప్పాకుల రాములు, సహకారదర్శి జెట్టి శ్రీనివాస్ తదితరులు, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. "ప్రజా ఆస్తులను కాపాడటం ప్రభుత్వాల బాధ్యత -- చెరువు కబ్జాలను వెంటనే తొలగించాలి" అని సిపిఐ నాయకులు స్పష్టం చేశారు.



## ప్రధాని నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభ ను విజయవంతం చేయండి- ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ దాసి నాగరాజు.



**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి మే 5** సైబరాబాద్ నిజాంపేట్ సర్కిల్ 58 నిజాంపేట్ తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి డాక్టర్ దాసి నాగరాజ్ వారి కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి డాక్టర్ దాసి నాగరాజ్ స్థానిక నాయకులతో కలిసి మాట్లాడుతూ సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్లో మే 10 వ తారీఖున నిర్వహిస్తున్న భావితరాల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. అనేక సర్వే సంస్థలు ప్రపంచ నాయకుడిగా నరేంద్ర మోడీ ని గుర్తించాయని 29 దేశాల ప్రథమ పౌర పురస్కారాలు అందుకున్న నాయకుడు ఎవరైనా ఉన్నారంటే ఒకే ఒక్క ప్రపంచనేత ప్రధాని నరేంద్ర మోడీ అని తెలిపారు. దేశ ప్రజలందరినీ తన కుటుంబం గా భావించి వారి సంక్షేమం కోసం నిరంతరం రోజుకు 17, 18 గంటలు శ్రమిస్తున్నారని గుర్తు చేశారు.దేశం కోసం పనిచేసే మోడీ కి మనమందరం అండగా ఉండాలని తెలిపారు. మే 10 వ తారీఖున తెలంగాణ రాష్ట్రంలో సుమారుగా7823 కోట్ల రూపాయల అభివృద్ధి పనుల కోసం మూడోసారి ప్రధానిగా గెలిచిన తర్వాత మొదటిసారిగా తెలంగాణ గడ్డమీదికి వస్తున్న ప్రధానమంత్రి కి మనం ఘన స్వాగతం తెలియజేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. మహిళలకు చట్టసభలలో 33% ప్రకటించే కాంగ్రెస్ నాయకులు దానిని వ్యతిరేకించి చట్ట సభలకు మహిళలను రానీ యకుండా చేసినదని కాంగ్రెస్ బుద్ధి రావాలి అంటే మహిళలందరూ సభలో పాల్గొనాలని కోరారు.గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను, గ్యారెంటీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ను ప్రశ్నించడానికి ప్రజలందరూ తరలిరావాలని కోరారు. నరేంద్ర మోడీ సభకు యువత, నిరుద్యోగులు, మహిళలు, రైతులు, కార్మికులు, సంఘీభావం తెలపాలని కోరారు. ఇరాన్ అమెరికా యుద్ధ సమయంలో అన్ని దేశాలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న మన భారతదేశం మాత్రం ఎటువంటి ఇబ్బందికి గురి కాలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట బిజెపి అధ్యక్షుడు బిక్షపతి యాదవ్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, జిల్లా బిల్డర్ సెల్ కన్వీనర్ పద్మ ప్రసాద్,నిజాంపేట్ బిజెపి ఉపాధ్యక్షులు కౌశిక్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు చింత సాయినాథ్.



**సంగారెడ్డి తెలుగు జ్యోతి న్యూస్ మే 6 సంగారెడ్డి ప్రతినిధి.** సంగారెడ్డి జిల్లా .సంగారెడ్డి యోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకల్లో స్థానిక సంగారెడ్డి ఎమ్మెల్యే తనయుడు చింతా సాయినాథ్ పాల్గొన్నారు. చింత సాయి నాథ్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన దంపతులను కలుసుకొని వారికి ఆశీస్సులు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన వధూవరులు కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న దంపతులు ఆనందంగా సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.

## రాజేశ్వరరావు దేశ్ పాండే బిజెపి రాష్ట్ర నాయకులు వివాహ వేడుకలో పాల్గొన్నారు.



**తెలుగు జ్యోతి న్యూస్ మే 6 సంగారెడ్డి ప్రతినిధి.** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం తొగార్పల్లి గ్రామ వాస్తవ్యులు చాకలి వీరమని కీ,శే, ఉపేందర్ గార్ల కుమారుడు ప్రశాంత్ అశ్విని సికింద్రాబాద్ వేస్ట్ మారేడుపల్లి నెహ్రూ నగర్ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన రాజేశ్వరరావు దేశ్ పాండే బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.

## బుగ్గ శ్రావణ్ జన్మదిన వేడుకల్లో శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ యం శివ శంకర్ గౌడ్



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్నగర్ ప్రతినిధి మే 6** నందిగామ మండల పరిధిలోని బుగ్గోనిగూడ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బుగ్గ శ్రావణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని కాం గ్రెస్ నాయకులు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ, యువ నాయకుడిగా బుగ్గ శ్రావణ్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజా సేవలో ముందుండి యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కుమారస్వామి గౌడ్,కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జంగా నర్సింహ, బుగ్గోనిగూడ సర్పంచ్ శాలయ్య, వెంకమ్మగూడ సర్పంచ్ గొల్లపల్లి అశోక్ మాట్లాడుతూ బుగ్గ శ్రావణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయురారోగ్యా లతో పాటు రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుల బుచ్చయ్య, జెట్ట శ్రీశైలం, కొత్తూరు దేవేందర్ ముదిరాజ్,జయ్య, కుమ్మరి రాజు, వెంకట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రోగి కోలుకోవడంలో ట్రాన్సిషనల్ కేర్ కీలకం





హైదరాబాద్‌లో 'ఎవరెస్ట్ ట్రాన్సిషనల్ కేర్' ప్రారంభం

**తెలుగుజ్యోతి హైదరాబాద్ , మే 06:** శస్త్రచికిత్సలు లేదా తీవ్ర అనారోగ్యం తర్వాత రోగులు పూర్తిస్థాయిలో కోలుకోవడానికి 'ట్రాన్సిషనల్ కేర్' (మధ్యంతర సంరక్షణ) ఎంతో కీలకమని యశోద హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ పవన్ గోరుకంటి పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్ లో అత్యాధునిక వసతులతో ఏర్పాటు చేసిన 'ఎవరెస్ట్ ట్రాన్సిషనల్ కేర్' సెంటర్‌ను ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి జగదీష్ గౌడ్, సిమ్స్ విద్యాసంస్థల డైరెక్టర్ భీమనాథం భరత్ రెడ్డి, ఎవరెస్ట్ ట్రాన్సిషనల్ కేర్ డైరెక్టర్ మౌనికా రెడ్డి అట్ల తదితరులు పాల్గొన్నారు.

**వైద్య రంగంలో కీలక ముందడుగు**

ఈ సందర్భంగా డాక్టర్ పవన్ గోరుకంటి మాట్లాడుతూ.. "సాధారణంగా ఆసుపత్రులు రోగుల ప్రాణాలను కాపాడి నిలకడగా ఉంచుతాయి. కానీ, వారు తిరిగి సాధారణ జీవనశైలికి చేరుకోవడానికి ప్రత్యేక పునరావాస కేంద్రాల అవసరం ఉంది. మన దేశంలో ఇటువంటి ప్రత్యేక కేంద్రాల కొరత ఉంది. అమెరికా ప్రమాణాలతో ఎవరెస్ట్ కేర్ సెంటర్ అందుబాటులోకి రావడం అభినందనీయం" అని అన్నారు.

**అమెరికా ప్రమాణాలతో చికిత్స**

ఎవరెస్ట్ ట్రాన్సిషనల్ కేర్ వ్యవస్థాపకులు మరియు చైర్మన్ డాక్టర్ కె. సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. అమెరికాలో 20 ఏళ్ల క్లినికల్ అనుభవం తర్వాత, స్వదేశంలో ప్రపంచస్థాయి వైద్య సేవలందించాలనే లక్ష్యంతో దీనిని ప్రారంభించినట్లు తెలిపారు. పక్షవాతం (స్ట్రోక్), వెన్నెముక గాయాలు, వృద్ధాప్య సమస్యలతో బాధపడే వారికి ఇక్కడ శాస్త్రీయ పద్ధతిలో చికిత్స అందిస్తామని వివరించారు.

**కేంద్రం ప్రత్యేకతలు:**

అడ్వాన్స్‌డ్ రోబోటిక్స్ మరియు స్పెషలైజ్డ్ థెరపీ జోన్లు. డిమెన్షియా (మతిమరుపు), పార్కిన్సన్స్ వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేక విభాగాలు.అమెరికా దేశపు ఎవిడెన్స్ బేస్డ్ రీహాబిలిటేషన్ ప్రోటోకాల్స్.వైద్యులు, స్థానిక నేతలు ఈ కేంద్రాన్ని సందర్శించి, ఇక్కడి అత్యాధునిక వసతులను పరిశీలించారు. నగరం నడిబొడ్డున ఇలాంటి సమగ్ర పునరావాస కేంద్రం అందుబాటులోకి రావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

## వెంకమ్మగూడ గ్రామ సర్పంచ్ గొల్లపల్లి అశోక్‌కు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ యం శివ శంకర్ గౌడ్



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి మే 6** నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామ సర్పంచ్ గొల్లపల్లి అశోక్‌కు పెళ్లిరోజు సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ, గొల్లపల్లి అశోక్ దంపతులు ఇలాగే ఆనందంగా, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధి, ప్రజాసేవలో అశోక్ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేపల్లె కుమారస్వామి గౌడ్, మాజీ అధ్యక్షులు జంగా నర్సింహ,తో పాటు బుగ్గోనిగూడ సర్పంచ్ బుగ్గ సాలయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుల బుచ్చయ్య, జెట్ట శ్రీశైలం, కొత్తూరు దేవేందర్ ముదిరాజ్, పసుల పండు, బుగ్గ శ్రవణ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు జలగూడెం రాజు, చేవెళ్ల రాజయ్య, గొర్ల పల్లి విజయ్, కుమ్మరి రాజు, వెంకట్ చారి, టీచర్ పండు, నరసింహ, శ్రీను తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ ప్రజాసేవలో ముందుంటూ ప్రజల మన్ననలు పొందుతున్న అశోక్ దంపతులకు మరెన్నో సంతోషకరమైన వేడుకలు జరగాలని నాయకులు ఆకాంక్షించారు.

## బిఆర్ఎస్ కార్యకర్తకు చెందిన ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి.



**తెలుగు జ్యోతి న్యూస్ మే 6 సంగారెడ్డి ప్రతినిధి.** బేగంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహప్రవేశంలో నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన గ్రామ కార్యకర్త ఎల్లా గౌడ్ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా గృహ నిర్మాణం పూర్తయింది. ఇంటి గృహప్రవేశానికి నిర్మలా జగ్గారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కావడం విశేషం. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తన మన అనే భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ఏ పార్టీకి చెందినవారైనా ఎలాంటి వివక్ష లేకుండా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సిదుప్ప రఘు గౌడ్ మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

## మియాపూర్‌లో ఇంటి దొంగతనాల కేసులో ఇద్దరు అరెస్ట్

-- లక్ష రూపాయల ఆస్తి స్వాధీనం




మియాపూర్ పోలీసులు ఇద్దరు ఇంటి దొంగతనాల నిందితులను అరెస్ట్ చేశారు సుమారు రూ.1 లక్ష విలువైన చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు ప్రధాన నిందితుడు కిసారి పవన్ కుమార్‌పై పలు పాత కేసులు నమోదయ్యాయి పగటి సమయంలో తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నారు బుధవారం నాడు ఇంటి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. కూకట్‌పల్లి జోన్ పరిధిలోని మియాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టి కిసారి పవన్ కుమార్, గైనీ సాయిలును అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు రూ.1 లక్ష విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు అయిన నిందితుల్లో కిసారి పవన్ కుమార్ (24) రాపిడో డ్రైవర్‌గా పనిచేస్తుండగా, గైనీ సాయిలు (24) టీ మాస్టర్‌గా పని చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. విచారణలో వీరిద్దరూ మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఇంటి దొంగతనాల కేసులో తమ ప్రమేయాన్ని అంగీకరించినట్లు వెల్లడించారు. పోలీసుల ప్రకారం, విలాసవంతమైన జీవితం గడపాలనే ఆశతో నిందితులు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో పగటి వేళల్లో తాళం వేసి ఉన్న లేదా ఇంట్లో ఎవరూ లేని ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడేవారు. దొంగతనం అనంతరం అక్కడి నుంచి పరారయ్యేవారని తెలిపారు. ప్రధాన నిందితుడు కిసారి పవన్ కుమార్‌పై ఇప్పటికే మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో మూడు కేసులు, ఎస్.ఆర్.నగర్ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదై ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. మరో నిందితుడు గైనీ సాయిలుపై గతంలో ఎలాంటి నేరచరిత్ర లేదని తెలిపారు. నిందితుల వద్ద నుంచి రెండు డెల్ ల్యాప్‌టాప్‌లు, ఒక వివో మొబైల్ ఫోన్, ఒక ఒప్పో మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. అదనంగా సుమారు ఆరు గ్రాముల బంగారం నారాయణఖేడ్‌లోని ముత్తూట్ ఫైనాన్స్ వద్ద తాకట్టు పెట్టినట్లు గుర్తించామని, దానిని స్వాధీనం చేసుకునే ప్రక్రియ కొనసా గుతోందని పోలీసులు తెలిపారు.

## 48 గంటల్లోనే కిడ్నాప్ కేసు ఛేదన -- సూరారం పోలీసుల సాహసం



**తెలుగు జ్యోతి న్యూస్ సూరారం :మే 6** హైదరాబాద్ పరిసర ప్రాంతమైన సూరారంలో కలకలం రేపిన ఆరు నెలల పసిపాప కిడ్నాప్ కేసును పోలీసులు కేవలం 48 గంటల్లోనే ఛేదించి ప్రశంసలు అందుకుంటున్నారు 2026 మే 4వ తేదీ తెల్లవారుజామున సుమారు 2 గంటల ప్రాంతంలో, నారాయణ మల్లారెడ్డి హాస్పిటల్ ఎదుట నుంచి ఆరు నెలల పసిపాపను గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేశారు. ఈ ఘటనపై పాప తల్లి వనిత (భర్త: బషీర్) సూరారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు అందుకున్న వెంటనే సూరారం పోలీసులు కేసు నమోదు చేసి, నాలుగు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేశారు. సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాలు మరియు సమాచారం సేకరణ ద్వారా కేవలం 48 గంటల్లోనే నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు.

**నిందితుల వివరాలు:**

శ్రీదేవి (30 సంవత్సరాలు) కార్తీక్ (18 సంవత్సరాలు) జాన్సన్ (వయస్సు వివరాలు స్పష్టంగా లేవు) ఈ నిందితులు కర్ణాటక రాష్ట్రానికి చెందినవారని పోలీసులు తెలిపారు. పసిపాపను సురక్షితంగా రికవర్ చేసి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. ఈ వేగవంతమైన దర్యాప్తుతో సూరారం పోలీసులు ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరిచారు.

## కుత్బుల్లాపూర్‌లో ఘనంగా కొలన్ హన్మంత్ రెడ్డి జన్మదిన వేడుకలు




**తెలుగు జ్యోతి న్యూస్ బాచుపల్లి: మే 6** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఈరోజు ఘనంగా నిర్వహించబడ్డాయి. అభిమానులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, డిసిసి మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, టిపిసిసి ప్రోటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరి కిశోర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు అంజలి యాదవ్ పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్. లక్ష్మీ, మాజీ కార్పొరేటర్లు, సర్పంచ్లు, అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు మరియు కార్యకర్తలు భారీ ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, కొలన్ హన్మంత్ రెడ్డి పార్టీ అభివృద్ధికి చేస్తున్న సేవలను కొనియాడారు.

## ఘనంగా నిర్వహించిన కొలన్ హన్మంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



తెలుగు జ్యోతి న్యూస్ బాచుపల్లి: మే 6 కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఈరోజు ఘనంగా నిర్వ హించ బడ్డాయి. ఈ సందర్భంగా అభిమానులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పూలమాలలు వేసి, శుభాకాంక్షలు తెలియజేస్తూ నేతలు ఆయన సేవలను కొనియాడారు. ఈ వేడుకల్లో సయ్యద్ షఫీ, సంజీవరెడ్డి, అబ్దుల్ షేక్, అజీమ్, ఫరీన్ ఖాన్, మొక్తార్ అహ్మద్, అమీర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభ ను విజయవంతం చేయండి

- బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్.




**తెలుగు జ్యోతి ప్రతినిధి మే 6** భారత ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి ఎస్సీమోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్ తెలంగాణ సబ్బండ వర్గాల ప్రజలను కోరారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక ఎస్సీ మోర్చా రాష్ట్ర పదాధికారులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కాంతి కిరణ్ మాట్లాడుతూ అనేక సర్వే సంస్థలు ప్రపంచ నాయకుడిగా నరేంద్ర మోడీ ని గుర్తించాయని 29 దేశాల ప్రథమ పౌర పురస్కారాలు అందుకున్న ఒకే ఒక్క ప్రపంచనేత నరేంద్ర మోడీ అని తెలిపారు. దేశ ప్రజలందరినీ తన కుటుంబం గా భావించి వారి సంక్షేమం కోసం ప్రధాని నిరంతరం శ్రమిస్తున్నారని గుర్తు చేశారు. దేశం కోసం పనిచేసే మోడీ మనమందరం అండగా ఉండాలని తెలిపారు. 7823 కోట్ల రూపాయల అభివృద్ధి పనుల కోసం.. మూడోసారి ప్రధానిగా గెలిచిన తర్వాత మొదటిసారిగా తెలంగాణ గడ్డమీదికి వస్తున్న ప్రధానమంత్రి కి ఘన స్వాగతం తెలియజేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని తెలియజేశారు. 2014 నుంచి ఇప్పటి వరకు 13 లక్షల కోట్లు తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని గుర్తు చేసారు. రాష్ట్రము లో ఎస్సీలను పారిశ్రామికవేత్తలు గా, విదేశాల్లో ఉన్నత విద్యావంతులు గా మార్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ దన్నారు. నారీశక్తి బిల్లు కు అడ్డు తగిలి చట్ట సభలకు మహిళలను రానీ యకుండా చేసిన కాంగ్రెస్ ను నిలదీ యడానికి మహి ళలంద రూ సభకు హాజరు కావాలని కోరారు. ఎస్సీలను కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు గా వాడుకుంది కాని.. వారి సంక్షేమం విస్మరిం చిందన్నారు. ఎస్సీలను, గిరిజనులను ఎక్కు వమందిని చట్ట సభ లకు వెళ్ళనీయకుండా చేసిన కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించడానికి ప్రజలు భారీగా తరలి రావాలని కోరారు. గత ఎన్నికల సమ యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను, గ్యారె ంటీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ని ప్రశ్నించడానికి ప్రజలందరూ లక్షలాదిగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసి నాగరాజు, ఉపాధ్యక్షులు ప్రవీణ్ బాగ్గి, సునీల్ కుమార్, తొండ రవి, బోయల వెంకట్,రాష్ట్ర కార్యదర్సులు పాగా రాజేశ్వరరావు జైదీప్,సురేఖ, రాష్ట్ర అధికార ప్రతినిధులు లింగస్వామి, ద్వారకేష్ ఐటీ సెల్ రాష్ట్ర కన్వీనర్ అరవింద్, మీడియా సెల్ రాష్ట్ర కన్వీనర్ అరవింద్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

